ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 30.03.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావుకు మరణానంతరం ఈరోజు ప్రదానం చేశారు.
2. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ ను చూసి భయపడుతోందని అందుకే తమ పార్టీపై ఐటి, ఈడి లతో దాడులు చేయిస్తోందని ఏఐసిసి ఆరోపించింది.
3. లోక్ సభ ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ జిల్లాలో 2 కోట్ల 94 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకుంటున్న జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు.
4. రాష్ట్రంలో ఈరోజు కొన్ని మండలాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

భారతరత్న

దివంగత మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ఈ ఉదయం ప్రదానం చేశారు. ఆయనకు మరణానంతరం ప్రకటించిన ఈ పురస్కారాన్ని ఆయన తనయుడు పీవీ ప్రభాకరరావు స్వీకరించారు. కాగా బీజేపీ అగ్రనేత , మాజీ ఉప ప్రధాన మంత్రి ఎల్.అద్వాణీ నివాసంలో రాష్ట్రపతి రేపు ఈ పురస్కారాన్ని అందచేస్తారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ , హోం శాఖ మంత్రి అమిత్ షా , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ . జైశంకర్ తదితరులు ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా…దేశంలో ఆర్థిక సంస్కరణలకు బాటలు వేసిన మహనీయుడు , రాజనీతిజ్ఞుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి , తెలుగుతేజం PV

నరసింహారావుకు భారత రత్న పురస్కార ప్రదానం చేయటం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీరి కేంద్రమంత్రి , బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్.ఎస్.డీ/ఎం.ఎస్.ఎల్

AICC:

AICC జాతీయ మేనిఫెస్టో కమిటీ సమావేశం ఈ రోజు హైదరాబాద్ లో జరిగింది. పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధరబాబు అధ్యక్షతన ఈ సమావేశం గాంధీ భవన్ లో జరిగింది. ఇలా ఉండగా , BJP పన్ను తీవ్రవాదానికి పాల్పడుతోందనీ కాంగ్రెసు పార్టీ ఆరోపించింది. AICC ప్రతినిధి సుజాతా పాల్ హైదరాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వం, BJP తమ పార్టీని చూసి భయపడుతున్నాయని అన్నారు. అందుకే తమ పార్టీపై ED, IT దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. గతానికి చెందిన 14 లక్షల రూపాయిల నిధులకు లెక్కలు చెప్పాలని పార్టీకి ED నోటీసు ఇచ్చిందనీ, 1,800 కోట్ల రూపాయిల పైనే చెల్లించాలని నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు. BJP 46 వ్యందల కోట్ల రూపాయిలకు పన్ను చెల్లించలేదనీ, మరి ఆ పార్టీకి నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మహిళలు , రైతులు, యువత, కార్మికుల సంక్షేమం కాంగ్రెసు వల్ల మాత్రమే సాధ్యమని సుజాతాపాల్ పేర్కొన్నారు.

---MSL

పొన్నం ప్రభాకర్

బీఆర్ఎస్ పాలనలో బడుగు , బలహీన వర్గాలకు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ఏంటో వివరించాలని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి తారక రామారావును డిమాండ్ చేశారు. పార్టీలో, ప్రభుత్వంలో పదవులు అనుభవించి ఇప్పుడు మాటలు చెబుతున్నారని అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బలహీన వర్గాలకు న్యాయం

జరిగిందని ఈ అంశంపై తాము బహిరంగ చర్చకు సిద్దంగా ఉన్నామని ప్రభాకర్ చెప్పారు. బిఆర్ఎస్ పార్టీలో బలహీన వర్గాల వారికి ఇంత వరకు ఉన్నత పదవులు ఇవ్వలేదని, అలాగే బీజేపీ కూడా బలహీన వర్గాల వ్యక్తిని అధ్యక్ష పదవి నుండి తొలగించి కిషన్ రెడ్డి కి పదవి ఇచ్చిందని గుర్తు చేశారు.

ఎస్.డి.పి

బీజేపీ...ఎన్వీఎస్

రాష్ట్రంలో డాటా చెరిపివేసిన వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, ఆయన కుమారుడు , మాజీ మంత్రి తారకరామారావు పాత్రపై వెంటనే విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ ప్రభాకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పటి డీజీపీకి తెలియకుండానే ప్రతిపక్షాల నాయకులు , వ్యాపారులు, ఇతర ప్రముఖుల ప్రొఫైళ్లను తయారుచేయడం ఎలా సాధ్యమైందని ఆయన విమర్శించారు. హైదరాబాద్ లో ఆయన ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ , బీఆర్ఎస్ కు చెందిన మాజీ మంత్రులపై వచ్చిన ఆరోపణలపై విచారణ కమిటీలు వేసి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి వచ్చిన ఆరోపణపలపై అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష రావుకు ఎందుకు నోటీసులు జారీ చేయలేదని ప్రభాకర్ రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వందరోజులు దాటినా ఒక హామీ కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఆయన విమర్శించారు.

SDP

మేయర్ కాంగ్రెస్:

గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఈరోజు కాంగ్రెసు పార్టీలో ఆధికారికంగా చేరారు. ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి నివాసంలో AICC రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ ఆమెకు

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెసు లో చేరాల్సిందిగా తనను దీపా దాస్ మున్షీ ఆహ్వానించారని కొద్ది రోజుల క్రితం ప్రకటించిన విజయ లక్ష్మి , కొద్ది రోజుల క్రితం విజయలక్ష్మి ముఖ్యమంత్రితో సమావేశం అయి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు వెల్లడించిన విషయం తెల్సిందే. కాగా అధికార పార్టీలో ఉంటే అభివృద్ధి కార్యక్రమలు వేగంగా జరుగుతాయని కొద్ది రోజుల క్రితం కూడా ఆమె చెప్పారు. BRS సెక్రటరీ జనరల్, రాజ్య సభ సభ్యులు K కేశవరావు కూడా తాను కాంగ్రెసు లో చేరనున్నట్లు ప్రకటించిన విషయం తెల్సిందే.

------MSL

కేసీఆర్

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రేపు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తారని మాజీ మంత్రి , సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. రేపు ఉదయం భువనగిరి, జనగామ జిల్లాల పర్యటన పూర్తి చేసుకున్న అనంతరం కెసిఆర్ నల్లగొండ జిల్లాకు వస్తారని అన్నారు. సూర్యపేట జిల్లాలోని అర్వపల్లి, తుంగతుర్తి మండలాల్లో ఎండిన పొలాలను పరిశీలించిన అనంతరం నల్లగొండ జిల్లా లోని హాలియ మిర్యాలగూడలలో సాగర్ ఆయకట్టులో ఎండిన పొలాలను పరిశీలిస్తారని అన్నారు. నీరు అందక రాష్ట్రంలో లక్షల ఎకరాల్లోని పంట ఎండిపోతోందని , తులు మొర పెట్టుకున్నా ప్రభుత్వంలో కదలిక లేదని , కూడా వ్యవసాయంపై సమీక్ష కూడా జరపలేదని ఆయన ఆరోపించారు.

పీటీసీ...నల్లగొండ

GHMC-seizures:

హైదరాబాద్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ఇంతవరకు 2 కోట్ల 93 లక్షల 46 వేల రూపాయల పైగా నగదు , 52 లక్షల రూపాయిల పైగా విలువైన ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, GHMC కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. గడచిన 24 గంటల్లో 6 లక్షల 47 వేల రూపాయియాల్పైగా లెక్కలకు రాణి నగదును 50

వేల రూపాయిలపైగా విలువైన ఇతర వస్తువులను , దాదాపు 29 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నగదు , ఇతర వస్తువుల పై 8 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించినట్లు ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి జిల్లాలో ఇప్పటి వరకు 1545 పైగా లీటర్ల మద్యాన్ని జప్తు చేయగా , ఈ విషయమై 115 కేసులు నమోదు చేసి , 116 మందిని అరెస్ట్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

--ఎంఎస్ఎల్

టీపీసీసీ కమిటీ..

లోక్ సభ ఎన్నికలకు సంబంధించి అందే పిర్యాధులను పరిష్కరించేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒక సంఘాన్ని పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి , కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు , క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉపేక్షించేది లేద ని, ఎలాంటి ఫిర్యాదులైనా పరిష్కరించడానికి పార్టీ సిద్ధంగా ఉందని చెప్పిన రేవంత్ రెడ్డి అన్నారు.

ఎస్.డి.పి

హీట్ వేవ్-వాతావరణం:

రాష్ట్రంలో ఈరోజు కూడా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్గొండ జిల్లా రెండు మండలాల్లో హీట్ వీవ్ నెలకొన్నట్లు రాష్ట్ర అభివృద్ధి , ప్రణాళికా సంఘం వెల్లడించింది. జిల్లాలోని వేములపల్లే, నిడమానూరు మండలాల్లో ఈరోజు 42.7, 42.6 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వె ల్లడించింది. గత రెండు రోజులుగా ఈ మండలాల్లో 40 డిగ్రీలు మించి నమోదౌతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా భద్రాద్రి కొత్తగూడెం , సూర్యాపేట్, నల్గొండ జిల్లాల్లో ఈరోజు 43 డిగ్రీల సెల్సియస్ మించి గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు మించి నమోదయ్యాయి. కాగా రేపు కూడా రాష్ట్రంలో దక్షిణ దిశగా వేడి గాలులు వీచే అవకాశం ఉండని రాష్ట్రంలో పొడి వాతావరణం నెలకొందని వాతావరణ విభాగం అధికారులు పేర్కొన్నారు.

-----MSL

కామారెడ్డి -అవిశ్వాసం

కామారెడ్డి జిల్లా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన నిట్టు జాహ్నవి పై శనివారం ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మొత్తం 49 మంది కౌన్సిలర్లుకు గాను 37 మంది హాజరై కాంగ్రెస్ కు మద్దతు తెలిపారు. వారిలో కాంగ్రెస్ కు చెందిన 27 మంది , బీఆర్ఎస్ కౌన్సిలర్లు 10 మంది ఉన్నారు. దీంతో అధికారులు అవిశ్వాసం నెగ్గినట్లు ప్రకటించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , మున్సిపల్ కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో అవిశ్వాస తీర్మానంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

పీటీసీ....రాజన్న సిరిసిల్ల

..............

రైస్ మిల్లర్లు

కరీంనర్ జిల్లాలో రానున్న రబీ సీజన్ లో మిల్లర్లు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఇప్పటినుండే చర్యలు చేపట్టాలని కలెక్టర్ పమేల సత్పతి అధికారులకు సూచించారు. ప్రస్తుత సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సంతృప్తికరంగా సాగుతోందని , రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా వ్యవహరించి సహాయ సహకారాలను అందిస్తామని ఈరోజు జరిగిన మిల్లర్లు , పౌరసరఫరా అధికారుల సమావేశంలో చెప్పారు. జిల్లాలో 341 కొనుగోలు కేంద్రాలకు ఇన్ చార్జీలను నియమించామని కలెక్టర్ పమేల సత్పతి చెప్పారు.

పీటీసీ....కరీంనగర్

ధాన్యం కొనుగోలు కేంద్రం

జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ రోజు ప్రారంభించారు. దీంతో పాటు జిల్లాలో మరో 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

పీటీసీ....జనగామ

క్యాల్షియం కార్బైట్

మామిడికాయలను కృత్రిమంగా మాగపెట్టడానికి వాడుతున్న కాల్షియం క్యాల్షియం కార్బైట్ పై నిషేధం ఉందని, దానిని వినియోగించవద్దని, అందుకు వ్యతిరేకంగా వ్యవహరించేవారిపై చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి హెచ్చరించారు. ఇథలిన్ వాయువును పొడి రూపంలో గానీ గ్యాస్ రూపంలో గానీ నిర్దేశిత మోతాదులోనే ఉపయోగించాలని సూచించారు. ఈరోజు కలెక్టరేట్ కార్యాలయంలో పండ్ల వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. ఆహార పరిరక్షణ విభాగం జోనల్ అధికారి అమృతశ్రీ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

పీటీసీ...వరంగల్